# మనం

## మహబూబ్‌నగర్

నాగర్ కర్నూల్, జోగులాంబ గద్వాల, నారాయణ పేట, వనపర్తి

మంగళవారం । 16 । డిసెంబర్ । 2025 పేజీలు: 5






2

## విద్యార్థులు చదువుతోపాటు క్రీడలపై ఆసక్తి కనబరచాలి

కల్వకుర్తి ఆర్డీఓ ఎంపీ జనార్దన్ రెడ్డి...
ఎస్సీ బాలుర వసతిగృహ విద్యార్థులకు క్రీడా సామాగ్రి అందజేత...

# ఎన్నికల పోలింగ్‌కు అన్ని ఏర్పాట్లు చేయాలి



ఈ నెల 17 వ తేదీన జరిగే మూడవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు పటిష్ఠ ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు.



- ఈ నెల 17 న మూడవ విడత గ్రామపంచాయతీ ఎన్నికల పోలింగ్
- డిస్ట్రిబ్యూషన్ సెంటర్లలో ఈ నెల 16 న పోలింగ్ సామాగ్రి పంపిణీ కి ఏర్పాట్లు చేయాలి
- ఎన్నికల విధులు కేటాయించిన పోలింగ్ బృందాలు పి.ఓ.,ఓ పి.ఓ లు,జోనల్ అధికారులు విధులకు రిపోర్ట్ చేయాలి
- జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి₹
- మూడవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికలపై ఎం.పి.డి.ఓ.లు,తహశిల్దార్ లు, ఎం.ఈ.ఓ లు,జోనల్ అధికారులు,పంచాయతీ కార్యదర్శులతో వెబెక్స్ సమావేశం

మహబూబ్ నగర్, 15డిసెంబర్, (మనం బ్యూరో): జిల్లాలో మొదటి, రెండవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించిన విధంగా ఈ నెల 17 వ తేదీన జరిగే మూడవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు పటిష్ఠ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు.సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం వి.సి.కాన్ఫరెన్స్ హాల్ నుండి మూడవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించనున్న జడ్చర్ల, బాలానగర్, భూత్పూర్, అడ్డాకల్, మూసాపేట్ మండలాల జోనల్ అధికారులు, ఎం.పి.డి.ఓ.లు, తహశీల్దార్ లు, మండల విద్యాధికారులతో పంచాయతీ కార్యదర్శులతో వెబెక్స్ నిర్వహించి మూడో విడత ఎన్నికల నిర్వహణ పై కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ మూడవ విడత ఎన్నికల పోలింగ్ ఈ నెల 17 కు ముందు రోజు నేడు ( డిసెంబర్ 16)న డిస్ట్రిబ్యూషన్ సెంటర్ లలో పోలింగ్ సామాగ్రి,బ్యాలెట్

-మిగతా 2లో

చారకొండ మండలంలో

# ముగిసిన ఎన్నికల ప్రచారం

- ప్రచారంలో ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ
- చంద్రాయన్ పల్లిలో ఎన్నికల జోష్

చారకొండ, డిసెంబర్ 15(మనం న్యూస్): మూడో విడత సర్పంచ్ ఎన్నికలు చారకొండ మండలంలో డిసెంబర్ 17 న జరగనున్నాయి. ఎన్నికల ప్రచారం మండలంలో డిసెంబర్ 15న సోమవారం సాయంత్రానికి ముగిసింది. సోమవారం ఎన్నికల ప్రచారం చివరి రోజున అచ్చంపేట నియోజకవర్గం చారకొండ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి జమ్మికది బలరాం గౌడ్ గెలుపు కొరకు ఎన్నికల -మిగతా 2లో



## విద్యార్థులు చదువుతోపాటు క్రీడలపై ఆసక్తి కనబరచాలి

**కల్వకుర్తి ఆర్డీఓ ఎంపీ జనార్దన్ రెడ్డి...**
**ఎస్సీ బాలుర వసతిగృహ విద్యార్థులకు**
**క్రీడా సామాగ్రి అందజేత...**

కల్వకుర్తి డిసెంబర్ 15(మనం న్యూస్): విద్యార్థులు చదువుతోపాటు క్రీడలపై ఆసక్తి కనబరచాలని కల్వకుర్తి ఆర్డీఓ ఎంపీ జనార్దన్ రెడ్డి సూచించారు.సోమవారం కల్వకుర్తి పట్టణంలోని ఎస్సీ బాలుర వసతిగృహాన్ని ఆర్డీఓ ఎంపీ జనార్దన్ రెడ్డి సందర్శించారు.ఈ సందర్భంగా వసతిగృహంలో విద్యార్థుల విద్యా,వసతి సదుపాయాలపై ఆర్డీఓ ఎంపీ జనార్దన్ రెడ్డి ఆరా తీశారు.అనంతరం వసతిగృహ విద్యార్థులు క్రీడల్లో ప్రావీణ్యం పొందేందుకు



ఆర్డీఓ ఎంపీ జనార్దన్ రెడ్డి తన స్వంత డబ్బులతో విద్యార్థులకు క్రీడా సామాగ్రిని బహుకరించారు.ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ విద్యార్థులకు క్రీడలు శారీరక మానసిక ప్రశాంతతకు ఎంతో అవసరమని తెలిపారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని క్రీడల్లో కూడా రాణించాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వెంట వసతిగృహ వార్డెన్,సిబ్బంది, ఉన్నారు.

# ఎన్నికల పోలింగ్‌కు అన్ని ఏర్పాట్లు చేయాలి

మొదటి పేజీ తరువాయి

బాక్స్ లు పంపిణీకి క్రమ పద్ధతి లో ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల వద్ద జోన్ వారిగా, రూట్ వారిగా గ్రామ పంచాయతీలకు పోలింగ్ సామాగ్రి పంపిణీకి సీటింగ్ ఏర్పాట్లు, కౌంటర్లు ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు.మూడవ విడత ర్యాండమైజేషన్ నిర్వహించి పోలింగ్ బృందాలను పి.ఓ., ఓ.పి.ఓ లను వార్డ్ లకు, పోలింగ్ కేంద్రాలకు కేటాయించినట్లు తెలిపారు.

డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల్లో పోలింగ్ బృందాల జాబితా అందరికీ కనిపించే విధంగా ప్రదర్శించాలని అన్నారు.

జోనల్ అధికారులు,పి.ఓ.,ఓ.పి.ఓ.లు ఉదయం 9 గంటల వరకు డిస్ట్రిబ్యూషన్ కేంద్రానికి చేరుకోవాలని అన్నారు.ప్రత్యేకంగా హాజరు కౌంటర్ ను ఏర్పాటు చేసి వచ్చిన పోలింగ్ సిబ్బంది యొక్క హాజరు నమోదు చేసుకోవాలని అన్నారు.మధ్యాహ్నం 12 గంటల లోగా హాజరు కాని జోనల్ అధికారులు పి.ఓ.,ఓ.పి ఓ లు జాబితా రిపోర్ట్ చేయాలని ఆదేశించారు.డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల దగ్గర ఏర్పాట్లు సరిగ్గా చేసుకోవాలని, చెక్ లిస్ట్ ప్రకారం పోలింగ్ మెటీరియల్ పంపిణీ జరగాలని, .పి.ఓ లకు బ్యాలెట్ పేపర్ల తో పాటు ఫాం 9,పోలింగ్ సామాగ్రి,బ్యాలెట్ బాక్స్ లు పంపిణీ చేయాలని అన్నారు.ఫాం 9 ప్రకారం సర్పంచ్, వార్డ్ ల వారీగా గుర్తులు,నోటా బ్యాలెట్ పేపర్లు చెక్ చేసుకోవాలని అన్నారు.బ్యాలెట్ పేపర్ లు చేసుకుని సరిగ్గా ఉన్నాయని పి. ఓ ల వద్ద నుండి అక్నాలెడ్జిమెంట్ తీసుకోవాలని అన్నారు.డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల్లో వెంటనే పోలింగ్ సామాగ్రి పంపిణీ చేయాలని,పోలింగ్ సామాగ్రి



జనరల్,స్పెషల్,బ్యాలెట్ బాక్స్ లు ఆలస్యం చేయకుండా ఒకే సారి పంపిణీ చేసేలా ఏర్పాట్లు చేయాలని అన్నారు.

డిస్ట్రిబ్యూషన్ సెంటర్ లలో పోలింగ్ సిబ్బందికి సరి పోయే విధంగా బోజన ఏర్పాట్లు చేయాలని అన్నారు.పోలింగ్ సామాగ్రి పంపిణీ తరవాత మధ్యాహ్నం 1 గంటకు బస్సుల్లో జోన్ రూట్ వారిగా ఏర్పాటు చేసిన బస్ లలో వెళ్లాలని సూచించారు. బస్ లు,ప్రైవేట్ వాహనాల పార్కింగ్ కు ఏర్పాట్లు చేయాలని అన్నారు.తహసిల్దార్ లు 100% ఓటర్ స్లిప్స్ పంపిణీ పూర్తి చేసుకొని ఏ ఎ.స్.డి(ఆబ్సెంట్, షిఫ్ట్, డెత్) లిస్ట్ జీ.పి వారిగా, వార్డు వారిగా పూర్తి చేసి పి.ఓ లకు అందించాలని అన్నారు.

పోలింగ్ కేంద్రాలలో అన్ని మౌలిక సదుపాయాలు ఉండాలని అన్నారు.

పోలింగ్ సిబ్బంది సంక్షేమం కు తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు..పోలింగ్ సిబ్బంది బస కు తగిన విధంగా పోలింగ్ కేంద్రాల్లో పారిశుద్యం,టాయిలెట్ లు శుభ్రంగా ఉండేలా పంచాయతీ కార్యదర్శి లు ఏర్పాట్లు చేయాలని అన్నారు.పోలింగ్ శాతం పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు.కౌంటింగ్ కు అనువైన విశాలమైన గదిని ఏర్పాట్లు చేయాలని,స్పేస్ మనుదరించి

కౌంటింగ్ కు అవసరమైన టేబుల్స్ ఏర్పాట్లు చేసుకోవాలని అన్నారు. కౌంటింగ్ గదిలో వెలుతురు ఉండాలని,టేబుల్స్ మధ్య కూడా గ్యాప్ ఉండాలని అన్నారు.కౌంటింగ్ ప్రక్రియ ను రాష్ట్ర ఎన్నికల సంఘం నిబంధనల ననుసరించి వీడియోగ్రఫీ రికార్డ్ చేయాలని అన్నారు.పోలింగ్ అయిపోగానే రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు, కౌంటింగ్ ప్రక్రియ జాగ్రత్త గా జరగాలని, వేగవంతం గా జరిగేందుకు అవసరమగు సిబ్బందిని నియమించుకోవాలన్నారు. పోల్ అయిన ఓటింగ్ శాతం కచ్చితంగా ప్రతి రెండు గంటలకు (9, 11, 1.00) ఎన్నికల అధికారులకు అందించాలని అన్నారు.ఓట్ల లెక్కింపు పూర్తి అవగానే ఎన్నికల ఫలితాలను ఆర్.ఓ, తహసిల్దార్లు, జిల్లా అధికారులకు పంపాలని, అబ్జర్వర్ అనుమతి తో ఫలితాలు ప్రకటించాలని అన్నారు.ఉప సర్పంచ్ ఎన్నిక ప్రక్రియ కూడా వెంటనే పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.తహసీల్దార్, ఎంపీడీఓ, మండల స్పెషల్ అధికారులు సమన్వయముగా పని చేసి పోలింగ్ ప్రశాంత వాతావరణం లో జరిగేలా కృషి చేయాలన్నారు.ఒక్కొక్క మండలం కు ఒక జిల్లా అధికారిని డిస్ట్రిబ్యూషన్ సెంటర్ లలో ఏర్పాట్లు పర్యవేక్షణకు నియమించినట్లు తెలిపారు.

ఈ సమావేశం లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్,జడ్.పి సి.ఈ.ఓ, ఇంచార్జి డి.పి. ఓ వెంకట రెడ్డి, ఆర్.డి.ఓ నవీన్,

ట్రైనీ డి.పి.ఓ, నిఖిల,నోడల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## చారకొండ మండలంలో

# ముగిసిన ఎన్నికల ప్రచారం

మొదటి పేజీ తరువాయి

ప్రచారంలో అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ,తెలంగాణ విద్యా కమిషన్ సభ్యులు డాక్టర్ చారకొండ వెంకటేష్ లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ప్రజా సంక్షేమం కోసం,అభివృద్ధి కోసం ఎన్నో సంక్షేమ పథకాలు చేపట్టి తెలంగాణలో నెంబర్ వన్ ముఖ్యమంత్రిగా ఎనుముల రేవంత్ రెడ్డి నిలిచారని అన్నారు.ఆ సంక్షేమ అభివృద్ధి మొదటి,రెండవ విడత సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ హవ్వ చాటిందని ఈ సందర్భంగా వారు తెలిపారు.అదే మాదిరిగా మూడవ దశ ఎన్నికల్లో అచ్చంపేట,కల్వకుర్తి నియోజకవర్గాలతో కలిసి చారకొండ మండలం లో17 గ్రామపంచాయతీలలో 11అచ్చంపేట,6 కల్వకుర్తి నియోజకవర్గంలో ఉన్నాయి.కనుక మండలంలోని గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థులను అధిక మెజార్టీతో గెలిపించుకొని మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కానుకగా ఇవ్వాలని కార్యకర్తలకు సూచించారు.చారకొండ మండలంలోని గ్రామాలలో కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు కొరకు ప్రతి ఒక్కరూ కంకణం కట్టుకొని గెలిపే దిశగా పనిచేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. గత పది సంవత్సరాలు అధికారంలో



ఉండి అభివృద్ధి చేయలేదని కాంగ్రెస్ ప్రభుత్వం రెండు సంవత్సరాల్లో అభివృద్ధి చేసి చూపించిందని అన్నారు.కనుక ఓటర్లు మోసపూరిత మాటలు నమ్మొద్దని,అభివృద్ధికి ఓటు వేయాలి ఓటర్లకు సూచించారు.



### చంద్రాయన్ పల్లి లో ఎన్నికల జోష్

కల్వకుర్తి నియోజకవర్గం చారకొండ మండలం చంద్రాయన్ పల్లి గ్రామంలో ఎన్నికల ప్రచారం చివరి రోజున కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఆధ్వర్యంలో మాజీ వైస్ ఎంపీపీ బాధగొని సాంబయ్య గౌడ్ నాయకత్వంలో,కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి చలికేశ్వరం శంకర్ గెలుపు కొరకు హైదరాబాదులో ఉన్న విద్యావంతులు, వ్యాపారస్తులు కలిసికట్టుగా ఎన్నికల ప్రచారంలో గ్రామంలోని ఓటర్లతో కలిసి ప్రచారంలో పాల్గొన్నారు.

# గెలుపు బాటలో గువ్వలోనిపల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థి పానుగంటి శ్రీదేవి, నరసింహ

**- నా గ్రామ ప్రజల అభివృద్దే ప్రధాన ఏకైక లక్ష్యం...**
**- అడుగడుగునా ప్రజాధరణ....**
**- గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పరచి చూపిస్తా...**





నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 15 (మనం న్యూస్): నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం ఉప్పునుంతల మండలం గువ్వలోనిపల్లి గ్రామంలో సర్పంచ్ అభ్యర్థిగా పానుగంటి శ్రీదేవి నరసింహకు ప్రజలు అడుగడుగునా తన గెలుపు కోసం ప్రచారంలో బ్రహ్మరథం పలుకుతున్నారు. సోమవారం గువ్వలోనిపల్లి గ్రామంలో సర్పంచ్ అభ్యర్థి పానుగంటి శ్రీదేవి నరసింహ ఎన్నికల ప్రచార జోరు కొనసాగించారు. గ్రామంలో సర్పంచ్ అభ్యర్థి వెంట వందలాది మంది ప్రచారంలో పాల్గొంటూ సంపూర్ణ మద్దతు తెలుపుతున్నారు. గ్రామ ప్రజలంతా ఏకతాటిపై వస్తూ సర్పంచి అభ్యర్థి పానుగంటి శ్రీదేవి, నరసింహా గెలుపే లక్ష్యంగా ముందు వరుసలో ఉన్నారు. గ్రామం అంతా వన్ సైడ్ వార్ నిలవడంతో సర్పంచ్ అధికారికంగా కావడమే ఆలస్యం అంటూ గ్రామ ప్రజలు హర్షాదిద్వానాలు వ్యక్తం చేస్తున్నారు. మరో రెండు రోజుల్లో మా గ్రామ సర్పంచ్ గా పానుగంటి శ్రీదేవి, నరసింహ గెలుస్తున్నారు అన్న ధీమతో ఉన్నారు. సర్పంచ్ గెలిచిన వెంటనే గ్రామంలో సంబరాలు అంగరంగ వైభవంగా చేసుకుంటున్నామని దీమతో గ్రామ ప్రజలు ముక్తకంఠంతో చెప్పుకొస్తున్నారు.





## బీటీ రోడ్డు కల్వర్టు పనులను పరిశీలించిన- ఏఇ

చారకొండ,డిసెంబర్15(మనం న్యూస్): చంద్రాయన్ పల్లి నుండి చారకొండ వరకు4.50 కోట్లతో సిఆర్ఆర్ నిధులచే మంజూరైన బీటీ రోడ్డు నిర్మాణంలో భాగంగా చేపడుతున్న కల్వర్టు ల పనులను సోమవారం పంచాయతీరాజ్ చారకొండ ఏఈ దివ్య రాణి పరిశీలించారు.పనులు వేగవంతంగా చేయాలని,పనులలో నాణ్యత ఉండాలని,అదేవిధంగా పనులు జరిగేటప్పుడు వాహనదారులకు రాకపోకలకు ఇబ్బందులు కలగకుండా ప్రత్యామ్నాయ మార్గం ఏర్పాటు చేయాలని కాంట్రాక్టర్లకు సూచించారు.

## అఖిల భారత జాతీయ మహాసభలను జయప్రదం చేద్దాం...

**సిఐటియు నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు...**

కల్వకుర్తి డిసెంబర్ 15(మనం న్యూస్): ఈనెల 31 నుండి వచ్చేనెల జనవరి 4వ తేదీ వరకు సిఐటియు ఆధ్వర్యంలో విశాఖపట్నం వేదికగా జరగబోయే అఖిల భారత జాతీయ మహాసభలను జయప్రదం చేద్దామని సిఐటియు నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు పిలుపునిచ్చారు.సోమవారం కల్వకుర్తి పట్టణంలోని మహబూబ్ నగర్ చౌరస్తాలో సిఐటియు కల్వకుర్తి మండల కమిటీ కార్యదర్శి బాలయ్యతో కలిసి జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు సిఐటియు జెండా ఎగురవేశారు.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు మాట్లాడుతూ కేంద్రంలో 3వ సారి అధికారం చేపట్టిన బీజేపీ ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాస్తూ 29 కార్మిక చట్టాలను రద్దు చేస్తూ నూతనంగా నాలుగు లేబర్ కోడులను తీసుకొచ్చి దేశవ్యాప్తంగా అమలు చేయాలని చూస్తున్నారని పేర్కొన్నారు.కార్మిక వర్గం అంతా కలిసికట్టుగా లేబర్ కోడులు రద్దు అయ్యే వరకు పోరాడాలని పిలుపునిచ్చారు. విశాఖపట్నంలో జరగబోయే అఖిల భారత జాతీయ మహాసభలలో కార్మికులు పెద్దఎత్తున తరలిరావాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీనివాసులు, జీవిత బీమా ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు పాషా, ప్రధానకార్యదర్శి లక్ష్మణచారి, నాయకులు వెంకటేష్,కృష్ణ, నరేష్,బీరయ్య,సందీప్,చారి, పాష,కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి పరశురాములు,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు చింత ఆంజనేయులు,సత్యానారాయణ,తదితరులు పాల్గొన్నారు.







## ప్రభుత్వ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన మండల విద్యాధికారి

కొల్లాపూర్ డిసెంబర్ 15 (మనం న్యూస్): కొల్లాపూర్ మండల విద్యాధికారి పి. ఇమ్మానుయేలు కొల్లాపూర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల బాలికల కొల్లాపూర్ కోర్టువిది పాఠశాలకు ఆకస్మిక తనిఖీ చేశారు. ఉపాధ్యాయుల హాజరు రిజిస్టర్ ను పరిశీలించి, విద్యార్థులకు పాఠశాలకు సంబంధించిన ఉపాధ్యాయులు తయారుచేయించిన ఐడి కార్డులను విద్యార్థినిలకు ఐడి కార్డులు పంపిణీ చేశారు ప్రతిరోజు ఐడి కార్డు వేసుకొని పాఠశాలకు రావాలని చక్కగా చదువుకోవాలని తెలియజేశారు తరువాత వంట గదిని పరిశీలించి వంట వారితో మెనూ ప్రకారం వండాలని చెప్పారు. ఏమి వంట చేశారని వారితో చర్చించారు వంటవారు కిచిడి టమాటా చట్నీ వండామని చెప్పారు. వంటగదిని భోజనాన్ని పరిశీలించారు. కిచిడిలో పెసర పప్పు తక్కువ వేశారని, ఇంకొకసారి అలా జరగకూడదు అని హెచ్చరించారు. విద్యార్థులకు ఎల్లప్పుడు వేడివేడి నాణ్యమైన ఆహారం వడ్డించాలని తెలియజేశారు. ప్రైవేటు పాఠశాల అయినా స్కాలర్స్ హైస్కూల్ ను తనిఖీ చేశారు ఆన్లైన్ సంబంధించిన డాటా ఎప్పటికప్పుడు పంపించాలని ఆలస్యం చేయకూడదని హెచ్చరించారు. ఆ పాఠశాలకు సంబంధించిన రిజిస్టర్లు పరిశీలించడం జరిగింది.

## కళాశాలకు ఆమ్లిఫైర్ విత్ స్పీకర్ సౌండ్ సిస్టం బహుకరణ



కొల్లాపూర్ డిసెంబర్ 15 (మనం న్యూస్): ప్రభుత్వ జూనియర్ కళాశాలకు అన్ని వసతులు ఏర్పాటు కృషి చేసిన అధ్యాపకుల దాతృత్వం ప్రశంసనీయం. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్,భగవేని నరసింహులు మాట్లాడుతూ పెద్దకొత్తపల్లి మండల కేంద్రంలో గత సంవత్సరము ప్రారంభించబడిన నూతన ప్రభుత్వ జూనియర్ కళాశాలకు అధ్యాపకులు రమేష్ , నవీన ఆమ్లిఫైర్ మరియు స్పీకర్ సౌండ్ సిస్టం ను బహుకరించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల పెద్దకొత్తపల్లిలో ప్రిన్సిపాల్, బగవేణి నరసింహులు కళాశాల అవసరాల దృష్ట్యా ఆమ్లిఫైర్ మరియు సౌండ్ సిస్టంను బహుకరించాలని అధ్యాపకులను కోరటం జరిగింది. టీజీపీఎస్సీ ద్వారా నియామకం పొంది, ఒడి బేస్ పై ఇక్కడ పనిచేసి, ఈ మధ్యనే ఓడి క్యాన్సిలేషన్ చేసుకుని వనపర్తికి వెళ్లిన ఆంగ్ల అధ్యాపకులు జి,రమేష్ మక్తల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల నుండి ఓడి బేస్ పై ఇక్కడికి విచ్చేసిన వృక్షశాస్త్ర అధ్యాపకురాలు,శ్రీమతి నవీన పెద్ద మనసుతో కళాశాల అధ్యాపకుల పెద్ద మనసుతో కళాశాలకు 11,000/-రూ: విలువ గల ఆమ్లిఫైర్ కం సౌండ్ సిస్టం బహుకరించారు. సోమవారం నాడు ఆమ్లిఫైర్ ప్లేయర్ స్పీకర్ ని ప్రారంభించి విద్యార్థులకు, మరియు అధ్యాపకులకు కళాశాల ప్రిన్సిపాల్ మిఠాయిని పంపిణీ చేశారు. కళాశాలకు మంచి సౌకర్యాన్ని ఏర్పాటు చేసినందుకు కళాశాల ప్రిన్సిపాల్ బగవేణి నర్సింహ్మలు వారిని అభినందించారు.





## శాసనమండలి వైస్ చైర్మన్ బండ ప్రకాష్‌ను కలిసిన ముదిరాజ్ సంఘం సభ్యులు...

కల్వకుర్తి డిసెంబర్ 15(మనం న్యూస్): శ్రీశైలం దైవ దర్శనం ముగించుకొని ఆదివారం కల్వకుర్తి రహదారి గుండా హైదరాబాద్ నగరానికి వెళ్తున్న శాసనమండలి వైస్ చైర్మన్, ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు బండ ప్రకాష్ ను వెల్దండ మండల కేంద్రంలో నాగర్ కర్నూల్ జిల్లా ముదిరాజ్ మహాసభ యువజన విభాగం అధ్యక్షుడు కుంభం చందు ముదిరాజ్ ఆధ్వర్యంలో కల్వకుర్తి నియోజకవర్గ ముదిరాజ్ మహాసభ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం కల్వకుర్తి నియోజకవర్గ ముదిరాజ్ మహాసభ నాయకులు శాసనమండలి వైస్ చైర్మన్, ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు బండ ప్రకాష్ ను శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపొందిన ముదిరాజ్ మహాసభ సభ్యులను శాసనమండలి వైస్ చైర్మన్, ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు బండ ప్రకాష్ శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ముదిరాజ్ మహాసభ కల్వకుర్తి అధ్యక్షుడు బండారి శ్రీనివాసులు,జిల్లా నాయకుడు భానుచందర్, సభ్యులు శ్రీను,తదితరులు పాల్గొన్నారు.



## మూడవ విడత పంచాయితీ ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించాలి

మహబూబ్ నగర్, 15డిసెంబర్, (మనం బ్యూరో): మూడవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించాలని రెవెన్యూ  అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ అన్నారు సోమవారం కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో మూడవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణకు కేటాయించిన  ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమం లో రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఎన్నికల్లో పోలింగ్ను సక్రమంగా, సమర్థవంతంగా నిర్వహించాలని,పి.ఓ డైరీ ప్రకారం ఎన్నికల విధులు నిర్వర్తించాలని సూచించారు.ఏవైనా సందేహాలు ఉన్నట్లయితే శిక్షణ లో నివృత్తి చేసుకోవాలని అన్నారు.

డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల్లో అందుకున్న పోలింగ్ సామగ్రిని .పి.ఓ లు, ఓ.పి.ఓలు  జాగ్రత్తగా తనిఖీ చేసుకోవాలని తెలిపారు.మాస్టర్ ట్రైనర్లు శ్రీకాంత్,, శ్రీనివాస్ గౌడ్ లు శిక్షణ నిచ్చారు. డివిజనల్ పంచాయతీ అధికారి రామ్మోహన్, ఏ. ఎం. ఓ దుంకుడు శ్రీనివాస్,సి.ఎం.ఓ సుధాకర్ రెడ్డి, తదితరులు  పాల్గొన్నారు.

# చందాపూర్ గ్రామంలో గెలుపు బాటలో దూసుకెళ్తున్న ఇండిపెండెంట్ అభ్యర్థి తిప్పర్తి పవన్ రెడ్డి

**- గ్రామస్తులంతా ఆ యువ సర్పంచ్ అభ్యర్థి గెలుపు కోసం ముమ్మర ప్రచారం....**

**- ఉంగరం గుర్తుతో అధికార పార్టీకి చుక్కలు**





నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 15 (మనం న్యూస్): నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట మండలం చందాపూర్ గ్రామంలో ఇండిపెండెంట్ సర్పంచ్ అభ్యర్థి తిప్పర్తి పవన్ రెడ్డి ప్రచారంలో గెలుపు బాటలో దూసుకుపోతున్నారు. సోమవారం గ్రామంలో ఉదయం 6 గంటల నుండి పెద్ద ఎత్తున యువకులు ఉంగరం గుర్తు టీ షర్టులను ధరించి ప్రచారంలో పాల్గొన్నారు. ప్రచారంలో గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొంటూ ప్రచార స్పీడును పెంచారు. ఉంగరం గుర్తు తో యువకులంతా ఇండిపెండెంట్ అభ్యర్థి తిప్పర్తి పవన్ రెడ్డి వైపు ప్రయాణిస్తుండడంతో అధికార కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి మౌన బోతున్నారు. ఈ సందర్భంగా ఇండిపెండెంట్ అభ్యర్థి తిప్పర్తి పవన్ రెడ్డి మాట్లాడుతూ..... చందాపూర్ గ్రామ అభివృద్ధి తమ ఏకైక  లక్షమన్నారు. ప్రజలు ఒక్క ఆశీర్వదించి సర్పంచిగా గెలిపించాలని ప్రతి ఓటరు మహాశయులను కోరుతున్నారు. గ్రామంలో ప్రతి గడపగడప తిరుగుతూ మీ అమూల్యమైన ఓటు ఉంగరం గుర్తుపైన వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. గ్రామంలో యువ సర్పంచ్ గెలుపు కోసం ప్రతి ఒక్కరూ ప్రచారంలో దూసుకు వెళ్తున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పెద్దలు, యువకులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





## నేటి నుండి రామాలయంలో ధనుర్మాస ప్రత్యేక పూజలు



నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 15 (మనం న్యూస్): నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని రాంనగర్ కాలనీలో శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో ధనుర్మాస ప్రత్యేక పూజలు 1972 సంవత్సరం నుండి ప్రతి సంవత్సరం ప్రత్యేకంగా నిర్వహిస్తున్నారు. ఈ సంవత్సరం ఈనెల 16 నుండి జనవరి 14 వరకు ప్రతిరోజు ప్రత్యేకంగా నిర్వహిస్తునట్లు రామాలయ ప్రధాన అర్చకులు కందాడై వరదరాజన్ అయ్యంగార్ తెలిపారు. ధనుర్మాస ప్రత్యేక పూజలలో  ప్రతిరోజు సుప్రభాత సేవ ఆరాధన, వేద మూర్తులైన బ్రాహ్మణులచే పాశుర పఠనం, తిరుప్పావై సేవా కాలం, సత్యసాయి సేవా సమితి నాగర్ కర్నూల్ వారిచే ప్రత్యేక భజనలు,  తీర్థప్రసాదాల పంపిణీ, సామూహిక కుంకుమార్చన, గోదామాతకు పుష్పాభిషేకం, భక్తుల గోత్రనామాలతో అర్చనలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. నేటి నుండి సాయంత్రం 6 గంటలకు ధనుర్మాసపు ప్రత్యేక పూజలు ప్రారంభించడం జరుగుతుంది. భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఈ ప్రాంత భక్తులు ధనుర్మాస ప్రత్యేక పూజలలో పాల్గొని గోదాదేవి అమ్మవారి యొక్క కృపాకటాక్షాలు విశేషంగా పొందాలని ఆయన కోరారు. ప్రత్యేక పూజలు నిర్వహించిన భక్తులకు ప్రసాదాలు ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. భక్తులు ధనుర్మాస పూజలకు రామాలయ ప్రధాన అర్చకులను నేరుగా లేదా 9440981253 లో సంప్రదించాలని ఆయన కోరారు.




## ప్రజా ప్రభుత్వంలో కులవృత్తులకు పెద్దపీట

**జిల్లెల్ల గ్రామ సర్పంచ్ కొమ్మగోని రాజేశ్వరి రవిగౌడ్..**

కల్వకుర్తి డిసెంబర్ 15(మనం న్యూస్): తెలంగాణ రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం కులవృత్తులను ప్రోత్సహించడంతో పాటు వారి సంక్షేమ అభివృద్ధికి పెద్దపీట వేస్తుందని జిల్లెల్ల గ్రామ సర్పంచ్ కొమ్మగోని రాజేశ్వరి రవిగౌడ్ పేర్కొన్నారు. మత్స్యశాఖ ఆధ్వర్యంలో మంజూరైన 17,730 చేప పిల్లలను సోమవారం కల్వకుర్తి మండల పరిధిలోని జిల్లెల్ల గ్రామ సర్పంచ్ కొమ్మగోని రాజేశ్వరి రవిగౌడ్,ఉప సర్పంచ్ ఎముక రవి,గ్రామ ముదిరాజ్ సంఘం సభ్యులతో కలిసి గ్రామ శివారులోని దేవి చెరువులోకి వదిలారు..ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు నాగమణి మహేందర్,మౌనిక మల్లయ్య,చెన్నమ్మ జంగయ్య, ముదిరాజ్ సంఘం గ్రామ అధ్యక్షుడు తాడెం జంగయ్య, ఉపాధ్యక్షుడు యార సురేష్, సభ్యులు యార పరశురాములు,సైదులు,కురుమ సంఘం అధ్యక్షుడు చిక్కొండ బీరయ్య,నాయకులు నాప ఎల్లయ్య,చిక్కొండ మల్లయ్య,చిక్కొండ శ్రీశైలం, పెరుమళ్ళ శ్రీశైలం,తదితరులు పాల్గొన్నారు.

# ఐనోలు గ్రామంలో సర్పంచ్ అభ్యర్థి గెలుపు దిశగా ముందుకు

**- యువ సర్పంచ్ గెలిస్తే గ్రామ అభివృద్ధి ముందుకు వెళుతుంది...**
**- ప్రజలు ఆశీర్వదించి గెలిపించండి, గ్రామాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్తా...**




నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 15 (మనం న్యూస్): అచ్చంపేట మండలం ఐవోలు గ్రామంలో సర్పంచ్ అభ్యర్థిగా వలువాయి తిరుపతయ్యకు రోజురోజుకు ప్రజాదరణ పెరుగుతుంది. అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీల సర్పంచ్ అభ్యర్థులకు దీటుగా ప్రచార హోరులో ముందుకు దూసుకెళ్తున్నారు. గ్రామంలో యువకులు, చదువుకున్న మేధావులు, ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరు యువ సర్పంచ్ అభ్యర్థి నీ గెలిపిస్తే గ్రామ అభివృద్ధి శరవేగంగా ముందుకు తీసుకువెళ్తారంటున్నరు. యువకునికి సర్పంచ్ అవకాశం వచ్చిన సందర్భంగా గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో ముందుకు వస్తూ ఒక్కసారి సర్పంచ్ అభ్యర్థి అయిన వలువాయి తిరుపతయ్యను గెలిపించుకొని తీరుతామని గ్రామస్తులు అంటున్నారు. సోమవారం సర్పంచ్ అభ్యర్థి ప్రచార జోడు, స్పీడును పెంచారు. చదువుకున్న వ్యక్తిని నేను మన గ్రామ అభివృద్ధికి అన్ని విధాలుగా రాష్ట్ర మంత్రుల సహాయ సహకారాలతో అన్ని విధాలుగా గ్రామ అభివృద్ధి చేసి చూపిస్తానని సర్పంచ్ అభ్యర్థి వలువాయి తిరుపతయ్య అంటున్నారు. ప్రజలందరూ ఒక్కసారి సర్పంచిగా అవకాశం ఇచ్చి మీ అమూల్యమైన ఓటును కత్తెర గుర్తుకు ఓటేసి నన్ను గెలిపించాలని ఓటరు మహాశయులను కోరుతున్నారు. గ్రామంలో విద్య,



వైద్యం, ఉద్యోగ అవకాశాలు కల్పించే విధంగా నా వంతు బాధ్యతగా ప్రత్యేకంగా కృషి చేస్తానని తెలిపారు. అదేవిధంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి పేద కుటుంబానికి చేరవేసేందుకు ప్రయత్నం చేస్తానన్నారు. ఏదేమైనాప్పటికీ గ్రామంలో యువ నాయకుడు సర్పంచ్ అభ్యర్థి బరిలో ఉన్న వలువాయి తిరుపతయ్య గెలుపు బాటలో ముందు వరుసలో దూసుకెళ్తున్నారు.



# విజయలక్ష్మిని పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

**బాధిత కుటుంబానికి**
**10000 రూపాయలు ఆర్థిక సాయం**

వంగూర్ డిసెంబర్ 15 ( మనం న్యూస్): వంగూరు మండలం పోల్కంపల్లి గ్రామానికి చెందిన ఉల్పర నిరంజన్ భార్య విజయలక్ష్మి కి యాక్సిడెంట్ కావడంతో హైదరాబాద్ ప్రైవేట్ యశోద హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు సోమవారం హాస్పిటల్ కి వెళ్లి వారిని పరామర్శించి మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లను కోరారు అదేవిధంగా 10000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు పరామర్శించిన వారి లో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మంద. మురళీధర్ రెడ్డి ఎర్ర. తిర్మలయ్య. గోలి. ప్రదీప్ రెడ్డి భోజరాజు కాశీనాథం తలారి రవీంద్రనాథ్. కోరాడ. రామస్వామి మెకానిక్. ఈశ్వర్ సల్వాది .రమేష్ ఎండి. ఫిరోజ్

# బొమ్మరాసిపల్లి గ్రామ అభివృద్ధికి కృషి చేస్తా

**సర్పంచ్ చెరుకు తిరుపతమ్మ శివయ్య...**
**బొమ్మరాసిపల్లి-గట్టిప్పలపల్లి మట్టి రోడ్డు నిర్మాణ పనులకు భూమి పూజ...**

ఊర్కొండ డిసెంబర్ 15(మనం న్యూస్): స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాల మేరకు బొమ్మరాసిపల్లి గ్రామాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేయడానికి నిరంతరం కృషి చేస్తానని గ్రామ సర్పంచ్ చెరుకు తిరుపతమ్మ శివయ్య తెలిపారు.మండల పరిధిలోని బొమ్మరాసిపల్లి గ్రామం నుండి గట్టిప్పలపల్లి గ్రామానికి వెళ్లే మట్టి రోడ్డు నిర్మాణానికి సోమవారం బొమ్మరాసిపల్లి గ్రామ సర్పంచ్ చెరుకు తిరుపతమ్మ శివయ్య తన స్వంత నిధులతో భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు తనను బొమ్మరాసిపల్లి గ్రామ సర్పంచుగా ఎన్నుకున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. బొమ్మరాసిపల్లి గ్రామాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేసి మండలంలోనే ఆదర్శ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దడానికి కృషి చేస్తానని ఆమె పేర్కొన్నారు.ఎన్నికల ప్రచారంలో సర్పంచ్ చెరుకు తిరుపతమ్మ శివయ్య ఇచ్చిన మాట ప్రకారం బొమ్మరాసిపల్లి నుండి గట్టిప్పలపల్లి గ్రామం వరకు మట్టి రోడ్డు నిర్మాణానికి పనులు ప్రారంభించడంతో గ్రామ ప్రజలు ఈ సందర్భంగా హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శి చెరుకు మణికంఠ,గ్రామ వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.





# ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరుపుకోవాలి

**కల్వకుర్తి డి.ఎస్.పి వెంకట్ రెడ్డి**

చారకొండ డిసెంబర్ 15(మనం న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో మూడో విడత సర్పంచ్ ఎన్నికలు చారకొండ మండలం లో డిసెంబర్ 17న జరుగునున్న సందర్భంగా నాగర్ కర్నూల్ ఎస్పీ సంఘం సింగ్ జి పటేల్ ఆదేశాలనుసారం సోమవారం చారకొండ మండలం లో కల్వకుర్తి డిఎస్పి వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో చారకొండ,గోకారం గ్రామాలలో సర్పంచ్ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించాలని ఉద్దేశంతో దాదాపు 100 మంది పోలీస్ సిబ్బందితో కావత్తు నిర్వహించారు.ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ మండలంలోని గ్రామాలలో శాంతి భద్రతులకు విఘాతం కలిగించకుండా సర్పంచ్ ఎన్నికలు సజావుగా,ప్రశాంతంగా నిర్వహించుకోవాలని ప్రజలను కోరారు.వివిధ పార్టీల రాజకీయ నాయకులు మండలంలోని గ్రామాలలో ఎలాంటి కొట్లాట్లకు తావు లేకుండా కార్యకర్తలకు సూచనలు సలహాలు ఇస్తూ ఎన్నికలకు సహకరించాలని కోరారు.ఎన్నికలకు విఘాతం కలిగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోక తప్పదని హెచ్చరించారు. కార్యక్రమంలో సిఐ విష్ణువర్ధన్ రెడ్డి,చారకొండ ఎస్సై వీరబాబు,ఊరుకొండ ఎస్సై కృష్ణదేవ, వివిధ మండలాల ఎస్సైలు,పోలీసు బలగాలు పాల్గొన్నాయి.

# గుర్తుతెలియని వాహనం ఢీకొని ఓ వ్యక్తి తీవ్ర గాయాలు...



ఊర్కొండ డిసెంబర్ 15(మనం న్యూస్): గుర్తు తెలియని వాహనం ఢీకొని ఓ వ్యక్తికి తీవ్ర గాయాలైన ఘటన సోమవారం నాగర్ కర్నూల్ జిల్లా ఊర్కొండ మండలంలో చోటు చేసుకుంది..స్థానికులు తెలిపిన వివరాల మేరకు సాకలి అంజయ్య 45 కల్వకుర్తి నుండి రాంరెడ్డిపల్లి గ్రామానికి తన ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా మండల పరిధిలోని కాటన్ మిల్లు సమీపంలో గుర్తు తెలియని వాహనం ఢీకొనగా అంజయ్య తీవ్ర గాయాలై కాలు విరగడం జరిగిందని పేర్కొన్నారు.108 అంబులెన్స్ సహాయంతో సాకలి అంజయ్యను వైద్య చికిత్స నిమిత్తం కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగిందని వారు తెలిపారు.

# ఆగని ఎర్రవల్లి భూ నిర్వాసితుల రిలే దీక్షలు

**- 14వ రోజుకు చేరిన రిలే నిరాహార దీక్షలు**

చారకొండ,డిసెంబర్15(మనం న్యూస్): ఎర్రవల్లి-గోకారం రిజర్వాయర్ లో భూములు ఇండ్లు కోల్పోతున్న ఎర్రవల్లి ఎర్రవల్లి తండా గ్రామాల ప్రజలు గత రెండు వారాల నుండి రిలే నిరాహార దీక్షలు చేపడుతున్న ప్రభుత్వానికి చీమ కుట్టినట్లు కూడా లేదని భూ నిర్వాసితులు అంటున్నారు.సోమవారం రిలే నిరాహార దీక్షలు 14వ రోజుకు చేరాయి. మా భూములు మాకు కావాలి మా ఇండ్లు ముంపుకు గురి కాకుండా ఉండాలని, రిజర్వాయర్ సామర్థ్యం తగ్గించి ముంపుకు గురికాకుండా ఎర్రవల్లి,ఎర్రవల్లి తండా ప్రజలను కాపాడాలి అని అందుకోరకు ప్రభుత్వం తీసుకొచ్చిన ఆర్ అండ్ ఆర్ ప్యాకేజ్ ని వెంటనే రద్దుచేసి భూ నిర్వాసితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నారు.ప్రభుత్వము నుండి ప్రకటన వచ్చేవరకు రిలే నిరాహార దీక్షలు కొనసాగుతాయని మరింత ఉదృతం చేస్తామని హెచ్చరించారు.దీక్షలో ఎర్రవల్లి, ఎర్రవల్లి తండా ప్రజలు పాల్గొన్నారు.

